కొత్త రైల్వేలైన్ మంజూరు ఏజన్సీ ప్రాంత ప్రజలకు వరం

దుద్దుకూరి హరినాథ్ బాబు హర్షం

విశాలాంధ్ర-ఎటపాక : ఇటీవల కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రైల్వే లైన్‌లో భద్రాచలంటూ మల్కన్ గిరి రైల్వే లైన్ పట్ల దుద్దుకూరి హరినాథ్ బాబు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఏజన్సీ ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రైల్వే లైన్ ను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం తో ఈ ప్రాంతానికి మహర్దశ వచ్చింది అని కొనియాడారు. ఈ రైల్వే లైన్ వల్లన వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సులభతరం అవుతుంది. అలాగే ఏజన్సీ ప్రాంతాల మధ్య సామాజిక ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది అని వ్యాపార లావాదేవీలకు సౌకర్యం వంతం అవుతుంది అని అన్నారు. దక్షణ అయోధ్య గా పేరుపొందిన భద్రాచలం శ్రీ రాముణ్ణి పుణ్య క్షేత్రానికి నలుమూలల నుండి భక్తులు దర్శానికి రావడానికి ఎంతో దోహద పడుతుంది అని అన్నారు. సందర్భంగా ఎన్డీయే ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్వాడీ టెండర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

- నెల రోజులుగా మారుమూల అంగన్వాడి సెంటర్లకు గుడ్లు, సరుకులు అందని వైనం...
- గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ

విశాలాంధ్ర-పాడేరు/ పెదబయలు : అల్లూరి జిల్లా పెదబయలు మండలం మారుమూల ఇంజేరి, గిన్నెలకోట జామీ గూడ ప్రాంతాలకు నెల రోజులుగా అంగన్వాడీ గుడ్లు, సరుకులు సప్లై చేయని అంగన్వాడి టెండర్ల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సంఘ నాయకులు వివిధ గ్రామాల్లో పర్యటన సందర్భంగా వెలుగులోకి వచ్చిందని వారన్నారు. పెదబయలు మండలం ఇంజారి, కొంద్రం, జమదంగి, కుమ్మరి గుంట గిన్నెలకోట, తల్లబు జామిగుడా తదితర మారుమూల ప్రాంతాలకు మాకు ఎవరు అడుగుతారులే అనే పద్ధతిలో గుడ్లు టెండర్లు వ్యవహరిస్తూ నెలకు పైగా అంగన్వాడి గుడ్లు, గత రెండు నెలలుగా బాలామృతం సప్లై చేయలేదు. అదేవిధంగా ఈ నెలకు సంబంధించి పప్పులు, వంటనూనె సరుకులు సరపర చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా దారుణమని, గతంలో కూడా ఇదే అంగన్వాడి టెండర్లు ఒక గుడ్డు 50 గ్రాములు ఉండవలసిన ఉండగా 25 నుంచి 30 గ్రాముల వరకు గుడ్లు సరఫరా చేసేవారని, దీనిపై అధికారులు దృష్టికి తీసుకెళ్లిన టెండర్లపై కనీసం చర్యలు తీసుకునే పరిస్థితి లేదని, అంగన్వాడి అధికారులు కనుసందానంలోనే ఈ వ్యవహారం అంతా కొనసాగుతుందని వారన్నారు. అదేవిధంగా అల్లూరి జిల్లా పాడేరు మండలంలో వివిధ అంగన్వాడి సెంటర్ లో కూడా పర్యటించడం జరిగింది. అల్లూరి జిల్లా పాడేరు నడిబొడ్డున అంగన్వాడీ కేంద్రాలకు పాడైపోయిన గుడ్లు, ముక్కిపోయినటువంటి, పప్పు బియ్యం, బెల్లం సప్లై చేస్తున్న పరిస్థితి ఉంది. ఈ విషయం ఐసిడిఎస్ అధికారులకు తెలిసిన పట్టించుకునే పరిస్థితి లేదు, అంగన్వాడీ కేంద్రాల్లో ఎన్ని నాసిరకమైన వస్తువులు, పాడైపోయినటువంటి సరుకులు పంపిణీ చేసిన టెండర్లపై మాట్లాడని ఐసిడిఎస్ అధికారులు ఏమి తెలియనటువంటి అంగన్వాడి టీచర్, ఆయలపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని వారు అన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించవలసినటువంటి సరుకులు సప్లై చేయటంలో నాసిరకమైన సరుకులు సప్లై చేస్తున్న అంగన్వాడి టెండర్ల యజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-డుంబ్రిగుడ: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జెండాను మండల అధ్యక్షుడు గణేష్ ఆవిష్కరించారు. అనంతరం మండల కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు 1936 ఆగస్టు 12 మొదలైన విద్యార్థి ఉద్యమాలు నేటి వరకు విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్లను నియమించి ,విద్యార్థులకు సరిపడే విధంగా వర్కర్లను, వాచ్మెన్లను నియమించాలన్నారు. జియో నెంబర్-3ను చట్టబద్ధత కల్పించడంతోపాటు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యార్థిని విద్యార్థుల మరణాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకొని, పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులను రూ 3 వేలు వరకు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కమిటీ సభ్యులు జీవన్ ,ఇమ్మానుయేల్, వంశీ, దిలీప్, దేవుడు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యసనాలకు బానిస కావద్దు : సీఐ రమేష్

విశాలాంధ్ర-జిమాడుగుల : యువత, పిల్లలు, వ్యసనాలకు బానిస అయ్యి వ్యవస్థను తమకు తెలియకుండానే నాశనం చేస్తున్నారని జిమాడుగుల సర్కిల్ ఇనస్పెక్టర్ రమేష్ అన్నారు. మండలంలోని ఎంపిడిఓ సమావేశం మందిరంలో సోమవారం మండల కేంద్రంలో ఉన్న వర్తక, వాణిజ్య సంఘాలు, మోటార్, ఆటో యూనియన్లు, వివిధ శాఖల అధికారులు, పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, మీడియాతో కమ్యూనిటీ బిల్డింగ్ ఎక్సర్సైజ్ కమిటీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యసనాలకు బానిసై వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఆయన అన్నారు. మండలను మత్తు రహిత మాదుగులగా తీర్చిదిద్దరమే ఈ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశమని సిఐ రమేష్ అన్నారు. వివిధ గ్రామాల లో ప్రధానంగా ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను ఈ వేదికపైకి తీసుకువస్తే తక్షణ పరిష్కారం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు ముఖ్యంగా పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మత్తుకు అలవాటు పడి జీవితాలను చిత్తు చేసుకోవద్దని ఆయన సూచించారు. తమ పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల కోసం కొంత సమయం కేటాయించి పిల్లల నడవడిక ప్రవర్తన పై పరిశీలించాల్సిందిగా సూచించారు. సమాజంలో జరిగే నేర ప్రవృత్తికి ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని, మనలో బాధ్యత లేనప్పుడే సమాజంలో నేరాలు పెరిగిపోతుంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. మండలంలో అన్ని శాఖల అధికారులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులను సామాజిక సమూహంగా ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా తమకు తెలిసిన సంఘా వ్యతిరేక, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఈ గ్రూప్ ద్వారా తెలియపరచలని, అన్ని శాఖల అధికారులు ఈ గ్రూపులో ఉండటం వల్ల సమస్య పరిష్కారం వేగంగా జరుగుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్, ఏపీ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ పారయ్య, వైద్యాధికారి శశికాంత్ , గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వేణు, జూనియర్ కళాశాల బాయ్స్ హాస్టల్ వార్డెన్ రవి, జూనియర్ కళాశాల సిబ్బంది, వ్యాపార వాణిజ్య సంఘ ప్రతినిధులు, ఆటో, మోటార్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డీఎస్సీ శిక్షణకు విశేష స్పందన

ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఐటిడిఏ ఆధ్వర్యంలో గిరిజన యువతీ యువకులకు అందిస్తున్న ఉచిత డీ ఎస్సీ శిక్షణకు విశేష స్పందన వచ్చిందని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ స్పష్టం చేసారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులను పంపిణీ చేసామన్నారు. మొదటిరోజు 410 దరఖాస్తులను అభ్యర్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తిరిగి ఎవరూ దరఖాస్తులను సమర్పించలేదన్నారు. ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తులు పంపిణీ స్వీకరణ ప్రక్రియ , జరుగుతుందన్నారు. అనంతరం ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు.ఎ డీస్సీకి అవసరమైన అర్హతలు ఉన్న గిరిజన యువత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేసారు. సాధించాలని ఆకాంక్షించారు.

108లో ప్రసవం!

విశాలాంధ్ర-అనంతగిరి : మండలం, కొండిబా పంచాయితీ, సింగర్బ గ్రామానికి చెందిన పుణ్యవతి(21) అర్ధరాత్రి పురిటి నొప్పులతో బాధ పడుతుండగా, కుటుంబ సభ్యులు 108కి సమాచారం అందించగా, 108 సకాలంలో పైలెట్ ఎం. ఎస్. ఎన్. మూర్తి, ఈఎమ్టి బంగారుతల్లి హుటా హుటిన గ్రామానికి చేరుకొని, ప్రసవం నిమిత్తం శృంగవరపు కోట సిహెచ్‌కి తరలిస్తూ ఉండగా, మార్గమధ్యలో ప్రసవం నొప్పులు అధికం కాగా, కాశీ పట్నం పంచాయితీ, వెంకయ్య పాలెం గ్రామానికి చేరుకొనేసరికి నొప్పులు అధికంగా కాగా, పైలెట్ రోడ్ ప్రక్కకు వాహనాన్ని ఆపడంతో పుణ్యవతి పండంటి మగ శిశువుకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా వున్నారని, వీరిని శృంగవరపుకోట సిహెచ్సికి తరలించిన్నట్లు పైలెట్ ఎం.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు.

ఫుట్‌పాత్‌లు పాదచారుల కోసమా... వ్యాపారుల కోసమా?

అధికారుల మౌనం ఎందుకు... ప్రశ్నిస్తున్న గిరిజనులు!

విశాలాంధ్ర-అరకులోయ : ప్రపంచ పర్యాటక పటంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు కలిగిన పర్యాటక కేంద్రమైన ఆంధ్ర ఊటీ అందాల అరకులోయలో పర్యాటకులు, పాదచారులు, నడిచేందుకు ప్రభుత్వం నిర్మించిన ఫుట్ పాత్‌లు అన్యాక్రాంతం అవుతున్నాయి. అరకు లోయ పర్యాటక కేంద్రం కావడంతో నిత్యం వందలాది వాహనాలు వస్తూ వెళ్తూ ఉంటాయి. అసలే ఇరుకైన అరకు రోడ్ లో వాహనాల రద్దీ వల్ల పాదచారులు అనేక అగచాట్లు పడడమే కాకుండా ప్రమాదాలు కూడా గురయ్యేవారు. దీంతో ప్రభుత్వం అరకులోయలో ప్రత్యేకంగా ఫుట్ పాత్ లు నిర్మించింది. దీనితో పాటే కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రధాన రహదారి అభివృద్ధి పనులు కూడా చేపట్టింది. ప్రధాన రహదారి అభివృద్ధి పనులు పూర్తికాకుండానే ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురయ్యాయి. అరకులోయ చేపల బజారు, తహశీల్దార్ కార్యాలయం నుండి సెరికల్చర్ కార్యాలయం సమీపం వరకు ఫుట్ పాత్ లపై నడిచేందుకు వీలులేకుండా వ్యాపారస్తులు ఫుట్ పాత్లను ఆక్రమించే చేశారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యాపారస్తులు ఏకంగా ఎమ్మార్వో కార్యాలయం నుండి సెరికల్చర్ కార్యాలయం వరకు ఫుట్పాత్లను పూర్తిగా ఆక్రమించుకున్నారు. ఇదే విషయంపై గిరిజనులు ఫుట్పాతుల నిర్వాకులపై ప్రశ్నిస్తే పంచాయతీ నిర్వాకులు రోజువారి ఆసీలు చెల్లిస్తున్నామని చెబుతుండడం ఆసీలు పాట లేకపోయినా ఎలా రోజువారి ఆశీలు వసూలు చేస్తున్నారని పంచాయతీ నిర్వాకులకు గిరిజనులు ,పాదచారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఇటీవల కాలంలో పర్యాటకులు అధికంగా వారాంతంలో రావడం వల్ల ఫుట్ పాత్ లపై నడిచేందుకు వీళ్లు లేకపోవడంతో రోడ్లపై నిలిచేందుకు ట్రాఫిక్ సమస్య కూడా తీవ్రంగా ఉండడంతో కొన్నిచోట్ల పర్యాటకులు ప్రమాదాల బారిన పడాల్సి వచ్చింది. పర్యాటక కేంద్రం అరకులోయలో పర్యాటకుల కోసం స్థానికుల కోసం సౌకర్యవంతంగా ఉండేందుకు నిర్మించిన ఫుట్ పాత్ లు పూర్తిస్థాయిలో ఆక్రమణకు గురైనప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు, పర్యాటకులు ప్రశ్నిస్తున్నారు. పాదచారులు నడవడానికి నిర్మించిన ఫుట్ పాత్‌ల ఆక్రమణకు గురైతే పాదచారులు ఏవిధంగా నడవాలని ప్రధాన రహదారిపై నడచి ప్రమాదాలు కొని తెచ్చుకోవాలని ఈప్రాంత ప్రజలు సందర్శకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఒక లక్ష్యంతో రహదారిని అభివృద్ధి చేపడుతూ కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుండగా ప్రభుత్వ లక్ష్యం మాత్రం నెరవేరేడం లేదు. ప్రధానంగా ఫుట్ పాత్ ఆక్రమణల పట్టించుకోవలసిన పంచాయతీ, రెవిన్యూ శాఖ, మౌనంగా ఎందుకు ఉన్నాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎక్కువగా రెవెన్యూ కార్యాలయం, ఆర్టీసీ బస్టాండ్‌కి వెళ్ళేదారిలో, పూర్తిస్థాయి ఆక్రమణలకు గురైన ఎందుకు అధికారులు పట్టించుకోవడం లేదని గిరిజనులు అంటున్నారు. ఇప్పటికైనా అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పాడేరు ఐటీడీఏ పిఓ అభిషేక్, అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్,ఇతర ఉన్నతాధికారులు స్పందించి ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను అరికట్టాలని పాదచారులు, పర్యాటకులు నడిచేందుకు వీలుగా చర్యలు చేపట్టాలని రహదారి ప్రమాదాలు నివారణకు అడ్డుకట్ట వేయాలని ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

విశాలాంధ్ర వార్త స్పందన — గొల్లపల్లి గ్రామానికి రోడ్డు పనులు తిరిగి ప్రారంభించేందుకు ప్రయత్నాలు

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని అమ్మవారి దారకొండ పంచాయతీ గొల్లపల్లి గ్రామానికి "ఏళ్లు గడుస్తున్న రోడ్డుకు నోచుకోని గొల్లపల్లి గ్రామం" అని విశాలాంధ్ర కథనానికి అధికారులు వివరణ ఇచ్చారు. గత 2019వ సంవత్సరంలో 12 కిలోమీటర్లు మేరకు 10 కోట్ల 62 లక్షల రూపాయలతో రోడ్డు మంజురైందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు జే.ఈ ప్రకాష్ తెలిపారు. సపర్ల నుండి గొల్లపల్లి గ్రామానికి రోడ్డు పనులు తిరిగి ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తామని చెప్పారు.

విశాలాంధ్ర పార్వతీపురం మన్యం

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆ సంఘ జిల్లా కార్యదర్శి రవికుమార్, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రస్తుత సిపిఐ జిల్లా కార్యదర్శి మన్మధరావు, ఏఐటీయూసీ నాయకులు కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బీటీ నాయుడు అన్నారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా అనేక విద్య సంస్థల్లో ఏఐఎస్ఎఫ్ 89వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మన్మధరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ ఉద్యమాలలో ఉద్భవించిన సమరశీల ఉద్యమాల సారధి, సూర్యుడు హస్తమించని బ్రిటీషు పాలకుల నుండి మన దేశాన్ని విముక్తి చేయడానికి బ్రిటీషు పాలకులను తరిమికొట్టి స్వాతంత్రోద్యమంలో దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమాన్ని నిర్మించిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అని తెలిపారు. స్వతంత్రమే జన్మహక్కు అని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఉరికొయ్యలను ముద్దాడి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్ స్ఫూర్తిగా ఆవిర్భవించిందని, నాటినుండి నేటివరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి, హాస్టల్స్, స్కూల్స్, కళాశాలల్లో విద్యార్థులు పడుతున్న సమస్యల పరిష్కారం కోసం, అమ్మాయిలపై జరుగుతున్న ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, అఘాయిత్యాలకు వ్యతిరేకంగా అమ్మాయిలకు అండగా పోరాట మార్గాన్ని ఎంచుకుందని విద్యార్థులకు తెలిపారు. సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 88 సంవత్సరాలు పూర్తిచేసుకుని 89వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి మిత్రులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో విద్యను వ్యాపారంగా మారుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ శ్రీ సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షులు శేషం మహేంద్ర మాట్లాడుతూ నేపథ్యంలో 85 శాతం రిజర్వేషన్ల ప్రకారం కన్వీనర్ కోటాలో సీట్లు ఇవ్వాలని మిగిలిన 15 శాతాన్ని క్రీడా రంగానికి ,పోలీస్ అమరవీరుల విద్యార్థులకు, ఎన్సిసి రంగానికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ చేయడానికి కుట్ర చేస్తూ దేశానికి పూర్తయిన పూలే,భగత్ సింగ్,అంబేద్కర్, పెరియార్,నారాయణ గురు వంటి వారి జీవిత చరిత్రలను డార్విన్ సిద్ధాంతాలను పాఠ్యాంశాల నుండి తొలగించి బ్రిటిష్ వారికి తొత్తుగా వ్యవహరించిన సవర్కర్ జీవిత చరిత్రను చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తూ బాల్యం నుంచే విద్యార్థుల మెదడులోకి మతతత్వ భావజాలాన్ని నింపుతున్నారని అటువంటి నూతన జాతీయ విద్యా విధానం పట్ల విద్యార్థులందరూ ఏకతాటిపై కలసి పోరాటాలు చేయవలసిన అవసరం ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు హరికృష్ణ, దుర్గాప్రసాద్, వికాస్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలి

తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

విశాలాంధ-మక్కువ : మన్యం జిల్లా మొక్కు మండలంలో సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలి అని మక్కువ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు మాట్లాడుతూ మక్కువ మండలం లో వెంకట బైరిపురం, లోవరఖండి ఇంకా మరి కొన్ని గ్రామాలలో పేదలు, గిరిజనులు కొండ పోరంబోకు భూమి, అటవీ భూమి గత 25 సంవత్సరం లు నుండి సాగు చేసుకుంటున్నారని కానీ ఇంత వరకు పట్టాలు ఇవ్వలేదని, అలాగే సంబర, ఎస్ పెద్ద వలస తో పాటు గిరిజన ప్రాంతంలో అనేక గ్రామాల్లో పేదల భూములు అన్యాక్రాంతం అయ్యాయని వాటిని పేదలకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సమస్యలన్నీ టి పై ఆగస్టు 29 వటేదీన కలక్టర్ కార్యాలయము వద్ద ధర్నా జరుగుతుందని ధర్నాకు భూ సమస్యలు వున్నవారంతా రావాలని కోరారు తహశీల్దార్ గారికి మిమూరాండం ఇచ్చారు ఈ కార్యక్రమం లో గిరిజన సంఘం నాయుకులు టి ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పిట్టల సీతారాం, అల్లు ఆదినారాయణ పాల్గొన్నారు.

అసంబద్ధ ఉపాధ్యాయ సర్దుబాటు నిలిపివేయాలి

విధులు బహిష్కరించి నిరసన ప్రదర్శనలు చేపట్టిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-బెలగాం : అసంబద్ధ ఉపాధ్యాయ సర్దుబాటు నిలిపివేయాలని కోరుతూ సోమవారం పార్వతీపురం మండల ఉపాధ్యాయులు మండల వనరుల కేంద్రం వద్ద విధులు బహిష్కరించి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈసందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ 107 మంది ఉపాధ్యాయులు సర్ ప్లస్ చూపించి 17 మందిని మాత్రమే డెఫిషిట్ చూపిస్తున్నారని ఈ 90 మందిని ఎక్కడ వుంచుతారని అన్నారు. ప్రతి మండలం నుండి 60-80 సర్ ప్లస్ చూపిస్తున్నారని అవసరమైన 10-15 మంది కోసం మొత్తం ఉపాధ్యాయులందర్నీ ఇబ్బందికి గురిచేస్తున్నారన్నారు. వర్క్ అడ్జస్ట్మెంట్ ను వెంటనే నిలిపి వేయాలని, 117జీఓ ను రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్వతీపురం ఎంఈఓ వి. విమలకుమారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల పిఆర్టీయు కార్యదర్శి డి. లక్ష్మునాయుడు, గుళ్ళ రామినాయుడు, యుటిఎఫ్ మండల కార్యదర్శి వి. వసంతనాయుడు, బంటు జగన్నాథం, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నల్లా బాలకృష్ణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్. మురళీమోహనరావు, వర్క్ అడ్జస్ట్మెంట్ కు గురైన 107 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి : ఎస్పీ

విశాలాంధ్ర-పార్వతీపురం : మన్యం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని ఆదేశించారు. చట్టపరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను తనకు పంపించాలని కోరారు. ఎనిమిది ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈస్పందన కార్యక్రమంలో డి.సి.ఆర్.బి. సిఐ బి.ఎం.డి.ప్రసాదరావు సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన శాఖ మంత్రికి జేఏసీ నాయకులు వినతి

విశాలాంధ్ర-సీతంపేట : గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి టి. రాహుల్ కుమార్ రెడ్డి బదిలీని నిలుపుదల చేయాలని సీతంపేట జేఏసీ నాయకులు, పార్వతీపురం జిల్లా కేంద్రంలో గిరిజన శాఖ మంత్రి నిర్వహించిన ప్రజా సమస్యల వేదికలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. గిరిజన శాఖమంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది. నా ప్రయత్నం నేను చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మండంగి విశ్వనాథం, బిడ్డిక రామ్మోహన్, హిమరక రామస్వామి, సవర ప్రసాదరావు, మండంగి అరుణ్ కుమార్, హిమరక రవి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ సంపదను పునఃపంపిణీ చేసి, కష్టజీవుల అభ్యున్నతికి ఖర్చు చేయాలి

ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లాల కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్

విశాలాంధ్ర-బెలగాం: కార్పొరేట్ సంపదను పునఃపంపిణీ చేసి కష్టజీవుల అభ్యున్నతికి ఖర్చు చేయాలని ఎఐటియుసి ఉమ్మడి జిల్లాల కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ అన్నారు. స్థానిక గూడ్స్ షెడ్ రోడ్డులోగల ఎఐటియుసి కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంటును సెయిల్లో విలీనం చేసి నిర్వాసితులందరికి న్యాయం చేయాలని, 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చేయాలని, కాంట్రాక్టు వ్యవస్థ రద్దు చేయాలని, స్కీం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో గల గురజాడ కళాక్షేత్రం నందు జరుగబోయే ఎఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, ఎఐటియుసి నాయకులు సింహాద్రి దుర్గారావు, జిల్లా ఆసుపత్రి పారిశుధ్య కార్మికుల నాయకులు ఎం. మౌళి, గిరిజన సమాఖ్య నాయకులు దుక్క సీతారాం తదితరులు పాల్గొన్నారు.

నకిలీ గిరిజన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: నకిలీ గిరిజనుడిగా ఉపాధ్యాయ వృత్తిని చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏ జె సి జాయింట్ సెక్రెటరీ దుక్క సీతారాం డిమాండ్ చేశారు. ఈ విషయంపై సోమవారం జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుపాం మండలం శివన్నపేట గ్రామ కాపురస్తులు పార్వతిపురం మన్యం జిల్లా గంగవంశం నరసింహదేవ్ తండ్రి సత్యనారాయణ దేవ్ ఇతను ప్రభుత్వం వారికి, అమాయకులైన గిరిజనులకి కళ్ళు కప్పుతు నకిలీ కుల ధ్రువీకరణ పత్రం తీసుకొని ఎస్ ఏ హిందీ పండిట్ పార్వతిపురం గవర్నమెంట్ హై స్కూల్ బ్రాంచ్ లో పాఠశాలలో ఉద్యోగం చేస్తున్నారనినకిలీ ఎస్టి కొండ దొర ధ్రువీకరణ పత్రంతో ఉద్యోగం చేస్తున్నాడన్నారు. వీళ్లు కుటుంబ సభ్యులు క్షత్రియ కులానికి చెందినవారు కావున జిల్లా కలెక్టర్ వారు గ్రామములో పూర్తి విచారణ జరిపి నిజమైన కులానికి న్యాయం చేస్తారని డిఎల్ఎస్ లో పేరు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ ఐ.రామకృష్ణ జాయింట్ సెక్రెటరీహోరిక చంద్రశేఖర్ పాల్గొన్నారు.

'నషాముక్త్ భారత్' ప్రతిజ్ఞ చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-సీతానగరం : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమంను నిర్వహించారు. ఈప్రతిజ్ఞ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములునాయుడు, జడ్పిటిసి బాబ్జి, ఎంపీడీవో ఈశ్వరరావు, ఈఓపిఆర్డి కుమార్ వర్మ, పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. యువత డ్రగ్స్ వైపు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందనితెలిపారు. డ్రగ్స్ ఆరోగ్యంపై చాలా ప్రభావం చూపుతాయని, అనేక విధాలుగా కుటుంబాలకు ఆర్థిక భారానికి దారితీస్థాయిని వారు తెలిపారు. వ్యసనానికి గురైన వ్యక్తి బయటకు రాలేడని, మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని తెలిపారు. యువత డ్రగ్స్ ప్రభావంకు లోనుకావద్దని, ప్రమాదకర ప్రభావాల పట్ల అవగాహన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సూరిదేముడు, వెంకటరమణ, వెలుగు ఏపీఎం శ్రీరాములు నాయుడు, హౌసింగ్ జేఈ జానకిరామ్, ఐసిడిఎస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొండ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపుమేరకు, "నష ముక్త భారత్ అభియాన్ "లో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. హరిగోపాల్ పర్యవేక్షణలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం,జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులతో "నష ముక్త భారత్ అభియాన్"(ఎన్.ఎం. బి.ఏ)ప్రతిజ్ఞ చేయటం జరిగింది. మాదక ద్రవ్యాల వాడకం లేని నగరముగా,జిల్లాగా రాష్ట్రముగా చేయడంలో నా వంతు బాధ్యతగా నిర్వర్తిస్తానని విద్యార్థిని విద్యార్థులు అందరూ ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ఏజీఎంఓ పైల శంకరరావు, ఎన్ఎస్ఎస్. పి.ఓ వెలమల అప్పారావు, జి గోవిందరావు, నారాయణరావు, వెంకటరమణ శివానంద, వెంకటేశ్వర్, శ్రీనివాసరావు, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-మారేడుమిల్లి : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం రీఫ్రెషర్స్ ట్రయినింగ్ ఎంపీపీ సార్ల లలిత కుమారి అధ్యక్షతన నిర్వహించారు.ముందుగా గ్రామాల్లో రోజువారి పారిశుధ్య పనులు, తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి పారిశుధ్య పనులు ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఏ.వీరాకిశోర్ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, మోట్లు, పరిపాలన అధికారి పి.జయంతి, ఏబిపి మనస్విని సెక్రటరీ విజయ్, పాల్గొన్నారు.

ఇప్పటికీ మంచినీటి సదుపాయం లేని 'షెడ్యూల్ గ్రామం'

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో బీరుమాసి ఉన్న ఏకైక షెడ్యూల్ గ్రామం. ఈ గ్రామాన్ని పక్కనే ఉన్న నంద పంచాయతీ నుంచి వేరుచేసి 20 సంవత్సరాల క్రితం శంబర పంచాయతీలో చేర్చారు. ఇలా చేయడానికి ముఖ్య ఉద్దేశం మిగిలిన గిరిజన గ్రామాలు కూడా తమ గ్రామాలను షెడ్యూల్ గ్రామాలుగా కలపాలని ఎక్కడ అడుగుతారో అనే భయంతో చేసి ఉండవచ్చు, లేదా వాళ్ళ రాజకీయ ఎత్తుగడలో భాగంగా ఆనాడు బీరమాసి గ్రామాన్ని శంబర పంచాయతీలో చేర్చారు. అయితే ఈ గ్రామం షెడ్యూల్ గ్రామం అయినప్పటికీ ఈ గ్రామానికి ఇప్పటికి కూడా మంచినీటి సదుపాయం లేదు. ఊటల ద్వారా వచ్చే నీటిని ఒడిసి పట్టుకొని తాగుతున్నారు. ఆ నీరు ఆకులు పడి నిల్వ ఉండటంతో నల్లగా మురుగుగా మారిపోతుంది. అయినా దిక్కులేని పరిస్థితిలో ఆ నీటిని ఆ గ్రామ ప్రజలు తాగుతున్నారు. వర్షాల సమయంలో బురద నీరు వస్తే వాటిని తాగుతున్నారు. ఈ గ్రామానికి మరొక ప్రధానమైన సమస్య రోడ్డు సదుపాయం లేకపోవడం జ్వరాలు వచ్చినా, జబ్బు చేసిన, గర్భిణీ స్త్రీలను హాస్పిటల్ కు తీసుకువెళ్లాలన్నా డోలీలు కట్టి మోసుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. దీనికి తోడు వాళ్ళ గ్రామాన్ని 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న సంబర పంచాయతీలో చేర్చడంతో ఏ అవసరం వచ్చినా అంత దూరం కొండ దిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. సమస్యలపై ఎంతో కాలంగా గిరిజనులు ప్రభుత్వ అధికారుల దగ్గరకు ప్రజా ప్రతినిధుల దగ్గరకు వెళ్లిన ఎవరు కూడా ఈ సమస్యను పరిష్కరించలేదు. నంద పంచాయితీలో తమను చేర్చమని ఎన్నోసార్లు వాళ్లు విన్నవించుకున్నారు. అయితే నంద పంచాయతిలో ఉన్న ఒక వర్గం వాళ్లను పంచాయతీలో చేర్చుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నది. ఇది కేవలం ఆ వర్గం రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వాళ వ్యవహరిస్తున్నారు తప్ప పంచాయతీ అవసరాలను, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కాదు కాబట్టి అలాంటి వాళ్లను పరిగణలోకి తీసుకునే అవసరమే లేదు వెంటనే ఆ ప్రజల ప్రజాస్వామిక డిమాండ్ అయిన బీరుమాసి గ్రామాన్ని నంద పంచాయతీలో చేర్చడం. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీరు, రోడ్డు సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని రైతుకూలీ సంఘం (ఆం.ప్ర)గా డిమాండ్ చేస్తున్నారు.

గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే సర్పంచ్‌లదే కీలక పాత్ర

విశాలాంధ్ర-కొమరాడ : రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులు మూడు రోజులు శిక్షణ తరగతులు నిర్వహించాలని జిల్లా ఉన్నంత అధికారులు ఆదేశాలు రావటంతో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శెట్టి శ్యామల ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రానికి గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందాలంటే సర్పంచులు కీలక పాత్రని ఆమె అన్నారు రాష్ట్ర లో ప్రతి గ్రామంలోని పరిశుద్ధం, వీధిలైట్లు, సోల్డ్ వేస్టేజ్ మేనేజ్మెంట్ తదితరాంశాలపై సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకొని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషిచేయలని సూచించారు. అనంతరం జడ్పిటిసి సభ్యురాలు ద్వారపురెడ్డి లక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లోని పరిశుభ్రంగా ఉంచేందుకు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ముఖ్యంగా ఈ సీజన్ లో పారిశుద్ధం పనులు సక్రమంగా చేపించి గ్రామాల్లో ఎటువంటి అనారోగ్యాలకు బారిన పడుకుంటా ప్రజల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కాలువల పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి క్లోరేషన్ చేయించి ప్రజలకు రక్షిత మంచినీటి పథకం ద్వారా త్రాగునీరు అందించాలని కోరారు. గ్రామాల్లో దోమల వ్యాప్తి నివారణకు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ఆరోగ్యంగా ఉండే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వీధుల్లోనూ కాలువలో మురికి నీరు నిలవ లేకుండా చర్యలు చేపడితే దోమలు వ్యాప్తిని అరికట్ట వచ్చని అన్నారు. ప్రతి గ్రామంలోనూ వీధిలైట్లు సక్రమంగా వెలిగే విధంగా పంచాయతీ కార్యదర్శిలు సర్పంచులు కృషి చేయాలని సూచించారు. గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా ప్రజలకు త్రాగునీరు సక్రమంగా అందించాలని అన్నారు. మండలంలో 31 గ్రామ పంచాయతీలకు సంబంధించి సర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజులు పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని గ్రామాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో పంచాయతీ కార్యదర్శిలు సర్పంచులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం మల్లికార్జునరావు ఏవో రమేష్, పంచాయతీ విస్తరణ అధికారి మర్రపు రాధాకృష్ణ, సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధితులకు మేలు జరిగేలా అర్జీలను పరిష్కరించాలి

ఈనెల 16 నుంచి సెప్టెంబర్ 30వరాకు రెవెన్యు సదస్సులు
సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : భాదితులకు తక్షణమే మేలు జరిగేలా ఆర్జీలను పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ తహసిల్దార్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జేసి మాట్లాడుతూ, ఈనెల 16 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జిల్లాలో విస్తృతంగా నిర్వహించాలన్నారు. 15వ తేదీన కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిస్తామన్నారు. ఆమేరకు మండల తహసిల్దార్లు షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. పాడేరు డివిజన్ లో కోడ్ అమలులో ఉన్నందున తదుపరి ఉత్తర్వులు వచ్చిన తరువాత రెవెన్యు సదస్సులు నిర్వహించాలన్నారు. రెవిన్యూ సదస్సుల నిర్వహణపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులుగా గతంలో నియమితులైన జిల్లా అధికారులే సదస్సుల నిర్వహణ కొరకు ఆయా మండలాలకు ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారని చెప్పారు. రెవెన్యూ దస్త్రాలు, రెవిన్యూ గ్రామ మ్యాప్ లు ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాలను అధికారులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. తహసిల్దార్, ఎంపీడీవో, అటవీశాఖ, సర్వే ల్యాండ్స్ రికార్డుల, దేవాదాయ శాఖ అధికారులతో మండల స్థాయి బృందాలను నియమించాలన్నారు. రెవెన్యూ శాఖ నుంచి ఒకరు బాధ్యులుగా వ్యవహరించాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు జారీచేసిన పట్టాదారు పాసు పుస్తకాలను తిరిగి తీసుకోవాలన్నారు. వాటి స్థానాల్లో ప్రభుత్వ చిహ్నంతో ముద్రించిన నూతన పుస్తకాలను వారికి పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో సదస్సుల నిర్వహణపై పరిశీలకునిగా సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమి0చడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో జరిగే ఈ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చైతన్యం తీసుకురావాలన్నారు.

పాడేరులో ట్రాఫిక్ ఇక్కట్లు

ట్రాఫిక్ సమస్యపై స్పందించని అధికార యంత్రాంగం

విశాలాంధ్ర-పాడేరు : పాడేరు కేంద్రంగా కొత్తగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. గతంలో అల్లూరి సీతారామరాజు జిల్లలో మొదటి కలెక్టరేట్ గా పనిచేసిన సుమిత్ కుమార్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యను సరిచేయాలని ఉద్దేశంతో రోడ్డుకు ఇరువైపులా అన్యాక్రాంతమైన షాపులను తొలగించి ప్రజలకు మేలు చేసే ఉద్దేశంతో షాపులను తొలగించి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యను కొంతవరకు పరిష్కరించారు. అయితే తర్వాత వచ్చిన అధికారులు దీనిపై ఎవరు స్పందించకపోవడంతో యధా రాజా తథా ప్రజా అన్న చందంగా మళ్లీ పాడేరు పట్టణం ట్రాఫిక్ సమస్యల వలయంలో చిక్కుకుంది. అధికారులు స్పందన లేకపోవడం వల్ల తొలగించిన షాపులను మరల యధావిధిగా అన్యాక్రాంతంగా షాపులు ఆర్ ఎం బి రోడ్డుకు ఇరువైపులా వెలుస్తున్నాయి. దినివలన ట్రాఫిక్ సమస్యలు మరల పునరావృతం అయింది. దినివలన ఆ షాపులకు వచ్చే కొనుగోలదారులు ద్విచక్ర వాహనాలు కార్లు రోడ్లపై నిలుపుదల చేయడం వలన ప్రజలు,జిల్లా ఆసుపత్రికి అత్యావసరమైన చికిత్స కోసం వెళ్తున్న అంబులెన్సులు,జిల్లా అధికారులు సైతం ట్రాఫిక్ లో చిక్కోవలసిన పరిస్థితి నేడు నెలకొంది.గతంలో పోలీస్ అధికారులను ట్రాఫిక్ సమస్యపై స్పందించి ప్రధాన కూడలిల్లాల్లో ఓల్డ్ బస్టాండ్, శతకం పట్టు జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యను లేకుండా చేసేవారు. అయితే ట్రాఫిక్ సమస్యలపై పాడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ పట్టణంలో ఉన్న షాపుల యజమాన్యులకు సమావేశపరిచి ట్రాఫిక్ సమస్యపై చెప్పినప్పటికీ షాపుల యజమాన్యులు స్పందించకపోవడం,రోడ్డు వెడల్పు చెయ్యాలని ఉద్దేశంతోఅధికారులు తొలగించిన షాపులు, మరల రోడ్లపై షాపులు ఏర్పాటు చేయడం పట్ల పట్టణవాసులతో పాటు మారుమూల ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు నాన్న అవస్థలు పడుతూ అసహన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి జూనియర్ కాలేజ్ గేటు వరకు, తొలగించిన షాపులను మరల రోడ్లపై ఏర్పాటు చేయడం, క్రింద బజార్లో షాపుల ఎదుట తొలగించిన షెడ్లను మరల ఏర్పాటు చేయడం వలన అధికారులు సరిగా స్పందించకపోవడం యధావిధిగా పాడేరులో ట్రాఫిక్ సమస్య పునరువృతం అయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేయలని ప్రజలు ప్రజా సంఘాలు నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయ సాగులో జీవామృతాలు, కషాయాలు తయారీపై శిక్షణ

విశాలాంధ్ర-మాడుగుల : మండలం నిట్టపుట్టు యూనిట్ ఉభాలగరువు గ్రామంలో మండలస్థాయి ప్రకృతి వ్యవసాయ ఇంపూట్స్ జివామృతలు కషాయలపై ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మరియు రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని యూనిట్ ఇంచార్జి మేడ.ప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న 52 గ్రామక్య సంఘాలకు గాను ప్రస్తుతం 30 గ్రామక్యా సంఘాలకు సంఘంలో ఉన్న మహిళ రైతుల చేత ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామాక్య సంఘాలతో ప్రకృతి వ్యవసాయం చేయించుటకు ప్రతి గ్రామైక్య సంఘంలో ఒక ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ ను రైతులను శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ యొక్క శిక్షణ లో ఎటువంటి రసాయలు ఎరువులు పురుగు మందులు వాడకుండా ఉండేందుకు సేంద్రియ ఎరువులు కాషాయలు శిక్షణ లో బాగంగా తయారు చేయించడం జరిగింది భూసార వంతంగా ఉండుటకు ఘన ద్రవ జీవమృతలు చిడ పిడ పురుగులు గొంగళి పురుగు.చుడిదోమ.లద్దే పురుగులు నివారణ కొరకు ఎటువంటి రసాయన పురుగు మందులు వాడకుండా.నీమస్త్రం. బ్రహాస్త్రం .తూటి కాయ కాషాయం.మీనమృతం తయారుచేసి ఈ యొక్క కసాయలు దేనికి ఎప్పుడు ఎలా ఉపాయోగించలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఉబలగరువు గ్రామైక్యా సంఘం మొండికోట గ్రామంలో రెయిన్ ఎలవన్స్ సబల ప్రాజెక్టు అధ్వర్యంలో లో ఏర్పాటు చేసిన డీజే యూనిట్ లో 500లీటర్లు ద్రవ జీవం చేయడం జరిగింది ఈ యొక్క ద్రవజీవం లీటరు 5 రూపాయలు చొప్పున రైతులకు అందుబాటులో ఉండే విధంగా చేయడం జరిగింది. ఈ యొక్క ద్రవాజీవం మొక్క ఎదుగుదల మంచిదని ప్రతి పంటకు వాడుకోవచ్చని తేలిజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి డివిజన్ ఎంటి గణపతి. యూనిట్స్ ఇంచార్జీలు మేడ.ప్రసాద్, రామలింగం, మహేశ్వరి, కృషరావు మార్కెటింగ్ ఎంటి సుధాకర్, వీడియో గ్రాఫర్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్‌లో ఉద్యోగ అవకాశాలు

జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సాయి కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్ లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి యు సాయి కుమార్ తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా దీనిని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. విద్యార్హత లేనివారికి కూడా ఇందులో అవకాశం ఉందని తెలిపారు. వయస్సు 18 నుండి 35 సంవత్సరాలు మధ్య ఉన్నటువంటి నిరుద్యోగ మహిళలు హాజరు కావచ్చని చెప్పారు. డిగ్రీ/పీజీ లేదా డిగ్రీ (కెమిస్ట్రీ, ఆక్వా కల్చర్ , మైక్రో బయాలజీ) చదువుకొని, 19 నుండి 25 సంవత్సరాలు వయస్సుమధ్య ఉన్న నిరుద్యోగ యువకులు హాజరు కావచ్చని చెప్పారు.ఈనెల 20వ తేదీ ఉదయం 9 గంటల నుండి పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఇంటర్వ్యూ లను నిర్వహిస్తుందని చెప్పారు. ఈ డ్రైవ్‌లో కంపెనీ ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయం కలదని అన్నారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరాలను వెబ్ సైట్ లో నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్‌తో పాటుగా రెస్యూమే, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్,1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు డ్రైవ్ జరుగు ప్రదేశంలో హాజరు కావాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కోరారు. మరిన్ని వివరాలకు 6305110947, 9494777553 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని సూచించారు.

మత్తు పదార్థాల జోలికి పోవద్దు

అదనపు సబ్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ

విశాలాంధ్ర-చింతపల్లి : మత్తు పదార్థాల జోలికి పోవద్దు... జీవితాలను నాశనం చేసుకోవద్దని చింతపల్లి అదనపు సబ్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో సమావేశమైన ఆయన ముందుగా విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు జీవితాలను నాశనం చేస్తాయన్నారు. అటువంటి వాటి జోలికి పోకూడదని, గంజాయి సాగు, రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, విద్య, క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అనంతరం మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస పాత్రుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వార్డు, గ్రామ సచివాలయాలను ప్రభుత్వం ప్రక్షాళన చేయాలి

జిల్లా పశువైద్యుల సంఘం

విశాలాంధ్ర-అనంతగిరి : రాష్ట్ర ప్రభుత్వం వార్డు, గ్రామ సచివాలయాలను ప్రక్షాళించాలనే నిర్ణయాన్ని జిల్లా పశువైద్యుల సంఘం స్వాగతిస్తుంది. జిల్లా పశు వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ సాగరి కనీశ్వరరావు అన్నారు. గత ప్రభుత్వం గ్రామసచివాలయ పశుసంవర్ధక సహాయకులను గ్రామ సచివాలయాల పరిధిలో ఉంచి డిడిఓలుగా గ్రామసచివాలయ సెక్రెటరీలను నియమించడం వల్ల గ్రామసచివాలయ పశుసంవర్ధక సహాయకుల సర్వీస్‌కి సంబంధించి నియమ నిబంధనలు, వారి విధులకు సంబంధించి సంబంధిత పశువైద్యాధికారులకు పూర్తి బాధ్యతగాని పర్యవేక్షణ లేకపోవడంవల్ల సాంకేతిక సమస్యలు ఉత్పన్నమై పాడి రైతులకు మెరుగైన సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సచివాలయ పశుసంవర్ధక సహాయకులను పశుసంవర్ధక శాఖలో విలీనం చేయడంవల్ల పశుసంవర్ధక శాఖలో సిబ్బంది కొరత తీరి పశుసంవర్ధక శాఖ బలోపేతమై పాడి రైతులకు సకాలంలో మెరుగైన సేవలు అందుతాయి. కావున రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబునాయుడు, రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి అచ్చంనాయుడు గ్రామసచివాలయంలో పనిచేస్తున్న పశుసంవర్ధక సహాయకులను పశు సంవర్ధకశాఖలో విలీనం చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

అధికారుల అలసత్వం... ప్రజాప్రతినిధుల ఆగ్రహం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ఎంపిపి గోము వెంకటలక్ష్మి, ఎంపిడిఓ యదగిరేశ్వరావు అధ్యర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది,ఈ సమావేశంలో పాల్గొన్న సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు అలసత్యం వలన పలు సమస్యలను ఎదుర్కొంటున్నామంటూ సర్పంచులు ఎంపీటీసీలు తెలియజేసారు. ముఖ్యంగా కరెంటు సిబ్బంది సక్రమంగా పని చేయక పోవడం వలన వీది లైట్ల సమస్య,మంచినీటి సమస్య చాలా ఎక్కువగా ఉందని, అలాగే చాలాచోట్ల స్తంభాలు పడిపోయేలా ఉన్న పట్టించుకోవడం లేదని సర్పంచులు తెలిపారు. చేరుకుంపాలెం ఎంపిటిసి మీనవల్లి సుబ్బారావు మాట్లాడుతూ మాగ్రామంలో 12కేవీ విద్యుత్ లైన్‌కి స్తంభం బదులు ఎదురుబొంగు నిలబెట్టారని తెలిపారు. గ్రామలలో పలు చోట్ల పైప్ లైన్లు పగిలి నీటికి ఇబ్బంది పడుతున్న ఆర్ డబుల్యూ అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. అలాగే పలు చోట్ల నాడు నేడు పనులు పెండింగులో ఉన్నాయని, లోతట్టు ప్రాంతాలలో ఉపాధ్యాయులు లేరని, వెలుగు, ఐసీడీస్, ఇతర ప్రభుత్య శాఖ అధికారులు చేపట్టే ప్రభుత్య కార్యక్రమాలు ప్రజానిధులకు తెలియజేయడం లేదని తెలిపారు. మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వ సభ్యసమావేశానికి అధికారులు పూర్తి స్థాయిలో హాజరు కాకపోవడంపై టిడిపి మండలాధ్యక్షుడు, లబ్బర్తి ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, జెడ్పిటిసి వడుగుల జ్యోతి, వైస్ ఎంపిపిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ పీఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-మారేడుమిల్లి : ఏజెన్సీ గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని రంపచోడవరం ఐటీడీఏ పి.ఓ కట్టా సింహాచలం అధికారులను ఆదేశించారు. సోమవారం మారేడుమిల్లి మండలం దేవరపల్లి గిరిజన బాలుర ఆశ్రమపాఠశాలను ఐటిడిఏ పిఓ ఆకస్మి తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థుల ను రోజు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుకున్నారు. అదేవిదంగా విద్యార్థుల కుఅర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు తరగతులు బోధించాలని సూచించారు. ప్రతి రోజు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ అమలు చేయాలనీ ఆదేశించారు. విద్యార్థుల కు ఎవరికైన అనారోగ్యం ఉన్న వెంటనే దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య సేవలు అందించాలని అన్నారు. విద్యార్థులకు విద్య అర్థం కాకపోతే ఒకటి కి పది సార్లు అర్ధమయ్యే తట్టు తరగతులు నిర్వహించాలని సూచించారు. తరగతి గదిలో విద్యార్థులతో కూర్చొని ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను పి ఓ కొద్దిసేపు వినడం జరిగింది. పాఠశాలలో ఎంత మంది పిల్లలు ఉన్నారు ఎంతమంది ఉపాధ్యాయులు పంచేస్తున్నారో ఆరాతీశారు. దోమలు ప్రబల కుండా మురుగు నీరునిల్వ లేకుండా ఎప్పటికి కప్పుడు పరిశుభ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నిత్యావసర వస్తువులు పాలు, గ్రుడ్డు, కోడిమాంసం వెండర్లు ఏవిధంగా సరఫరా చేస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు అధికారి వెంట ప్రధాన ఉపాధ్యాయుడు నాగేశ్వరావు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ చేస్తున్న కృషి అభినందనీయం

గిరిజన సమాఖ్య జిల్లా నాయకుడు సత్తిబాబు

విశాలాంధ్ర-చింతపల్లి : విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి సమాఖ్య చేస్తున్న కృషి అభినందనీయమని గిరిజన సమాఖ్య జిల్లా నాయకుడు, సిపిఐ పార్టీ జీకే విధి మండల అధ్యక్షుడు కంకిపాటి సత్తిబాబు అన్నారు. ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ వేడుకలను ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె. రాజశేఖర్ అధ్యక్షతన స్థానిక ఏ పీ ఆర్ కళాశాల వద్ద సోమవారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఆయన ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం, లక్నో, బెంగాల్ యూనివర్సిటీ లో 1936 ఆగస్టు 12న బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాంతి, అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజం నినాదాలతో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. నాటి నుంచి విద్యార్థుల కోసం రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రతి ఆశ్రమ వసతి గృహంలో మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఆరోగ్య సహాయకులను నియమించి విద్యార్థుల మరణాలను అరికట్టాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ లో 20%, రాష్ట్ర బడ్జెట్ లో 10% విద్య శాఖకు కేటాయించాలన్నారు. గిరిజన విద్యార్థులపై ఫీజుల భారాలు మోపకుండా ఉచిత నిర్బంద విద్య అందించాలన్నారు. 2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు సమస్యల పరిసష్కారం కోసం ఏఐఎస్ ఎఫ్ నిరంతరం పోరాటాం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజేంద్ర, మహేష్, సురేష్ అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-గంగవరం : పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ ద్వారా 24 25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఏజెన్సీ విద్యాశాఖ అధికారి వై మల్లేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆయన దీనికి సంబంధించి గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ శాతం మంది ఉపయోగించుకునే విధంగా పిలుపునిచ్చారు. అడ్మిషన్ల కార్యక్రమం ఈనెల 27 చివరి తేదీ. కావున అడ్మిషన్ పొందగోరేవారు 9494006782, 9491286150 నెంబర్లకు సంప్రదించాలన్నారు. అడ్మిషన్లు కావాల్సినవారు పదవ తరగతికి పాస్పోర్ట్ సైజ్ ఫోటో, తీసి లేదా, రికార్డ్ షీట్,ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణపత్రం, బ్యాంకు పాస్ బుక్, సమర్పించాలన్నారు. ఇంటర్మీడియట్ అడ్మిషన్ కొరకు పాస్పోర్ట్ సైజ్ ఫోటో, సర్టిఫికెట్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్ బుక్ సమర్పించాలన్నారు. ఈసందర్భంగా మండల విద్యావనరుల కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తాసిల్దార్ కార్యాలయం ఉపాధి హామీ కార్యాలయంలో ఈరోజు గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వీరభద్రరావు, ఎంఈఓ (2) మల్లేశ్వరరావు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్లు ఎం.వెంకన్నదొర, తీగల బొజ్జయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మినీ గోకులాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - మారేడుమిల్లి : పశువుల సంరక్షణ కోసం ప్రభుత్వం మినీ గోకులాలు ఏర్పాటు చేయడం జరిగింది. మారేడుమిల్లి మండలానికి మినీ గోకులలు 25మంజూరు అవ్వడంతో మండల పశువైద్యాధికారి డా.వీరేంద్ర అర్హలయిన గిరిజన రైతులు సకాలంలో సచివాలయంలో ఆర్జీలు పెట్టుకోవాలని, 90శాతం సబ్సిడీలతో గోకులాలు నిర్మాణాలు జరుగుతాయని, ఉపాధి హామీ ద్వారా బిల్లులు ద్వారా చెల్లించబడతాయని డా. వీరేంద్ర తెలిపారు. దరఖాస్తు తో పాటు ఆధార్, రేషన్ కార్డు, బ్యాంక్ పాసు బుక్, కుల ధ్రువీకరణ పత్రం, పట్టాదారు పాస్ బుక్, ఉపాధి జాబ్ కార్డు నకళ్లు జత చేసి స్థానిక పశువైద్య శాలలో ఇవ్వాలని దరఖాస్తులు గ్రామ సచివాలయం అందుబాటులో ఉంటాయని తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఎంపీడీవో వీర సాయిబాబు

విశాలాంధ్ర-చింతపల్లి : గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎంపీడీవో వీర సాయిబాబు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈఓపిఆర్‌డి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి కే.శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులతో కలసి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్య పట్ల ఆసక్తిని, భవిష్యత్తు పట్ల మంచి ప్రణాళికను కలిగి ఉండాలన్నారు. ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని విద్యనభ్యసించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

సంత మార్కెట్‌ను ఎస్సై సత్యనారాయణ పరిశీలన

విశాలాంధ్ర-వి. ఆర్. పురం : ప్రతిసోమవారం మండల కేంద్రం వి ఆర్ పురం వారాంతపు సంత జరుగుతుంది ఈ నేపధ్యంలో నూతనంగా మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధుల్లో చేరిన సత్యనారాయణ తమ సిబ్బందితో సోమవారం సంత మార్కెట్ ను పరిశీలించారు. అక్కడ ట్రాఫిక్ నియంత్రణా చర్యలు పరిశీలించారు. అక్కడే సంతలో ఆదివాసీ మహిళ కల్మా దేవిని పలకరించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం ఎస్ ఐ సత్యనారాయణ మాట్లాడుతూ వారపు సంతలో ఎక్కడ బడితే అక్కడ వాహనాలు నిలిపిన తగు చర్యలు తీసుకుంటామని ఒక దగ్గర పార్కు చేసి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ డి శ్రీను కానిస్టేబుల్ లు సిబ్బంది పాల్గొన్నారు.

సీజన వ్యాధుల పట్ల కళాజాత

విశాలాంధ్ర-ఎటపాక : గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్, ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య ఆదేశాల మేరకు డిప్యూటి డిఎమ్ హెచ్వో డాక్టర్ పుల్లయ్య పర్యవేక్షణలో నెల్లిపాక పిహెచ్‌సి డాక్టర్ ప్రత్యూష్ ఆధ్వర్యంలో రాజమహేంద్ర వరం కళాకారులు వీఎస్ఆర్ రూరల్ మీడియా వారు నెల్లీపాకా, గుండాల కాలనీ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కళాజాత నిర్వహించారు. ఇందులో సీజన్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాడ్, ఫైలేరియా మరియు చికిల్ సెల్ ఎనీమియా వ్యాధుల గురించి, తీసుకోవలసిన జాగ్రత్తల, న్యూట్రిషన్ ఫుడ్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో. హెచ్ వి. సీతమ్మ, రాజేష్, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, జయ, సంధ్య, వెంకటరమణ, లక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్లు గంగరాజు, సీతయ్యగారు లక్ష్మణ్, ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

సర్పంచ్‌లకు శిక్షణా తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-వై రామవరం: మండలంలోని సర్పంచ్‌లకు, పంచాయితీ కార్యదర్శులకు రీఫ్రెష్ శిక్షణా తరగతులను సోమవారం నుండి ప్రారంభించినట్లు ఎంపీడీవో కె.బాపన్న దొర తెలిపారు. ఈ నెల 14 వరకు మూడు రోజులపాటు జరిగే ఈ శిక్షణలో సర్పంచ్ లు, కార్యదర్శులు యొక్క విధివిధానాలు ,పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలపై శిక్షణా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జడ్పిటిసి వెంకటలక్ష్మి హాజరయ్యారు. కార్యక్రమం లో ఎంపీటీసీ శుభలక్ష్మి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నామినేషన్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం : విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా వైయస్సార్సీపి తరపున నామినేషన్ బొత్స సత్యనారాయణ సోమవారం నామినేషన్ వేసిన కార్యక్రమంలో ఉత్తరాంధ్ర నుండి మాజీ మంత్రులు, ఎంపి తనుజారాణి, జడ్పీ చైర్మన్లు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే జోగారావు కూడా పాల్గొన్నారు. విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విజయం ఖాయమని జోగారావు తెలిపారు.

సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని 35 గ్రామపంచాయతీల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణతరగతులను మంగళవారం ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములునాయుడు, జడ్పిటిసి మామిడి బాబ్జిలు ప్రారంభించారు. ఎంపీడీవో ఈశ్వరరావు పంచాయతీ విస్తరణ అధికారి కుమార్ వర్మలు గ్రామ పంచాయతీల పరిపాలన విధానం పైన చెత్త సంపద కేంద్రాల నిర్వహణ పైన గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ సమావేశాలు నిర్వహణ గ్రామసభలు నిర్వహణపై అవగాహన కల్పించారు. రాజ్యాంగంలో పంచాయతీరాజ్ చట్టం గూర్చి వారి వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈశిక్షణా కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పంచాయతీ కార్యదర్శులు శశిభూషణ రావు మనోహర్ శ్రీనివాసరావు పీటర్‌లు పలుఅంశాలపై పునఃశ్చరణ తరగతులను నిర్వహించారు. మూడు రోజులు పాటు నిర్వహించే ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 35 గ్రామ పంచాయతీల సర్పంచులు 33 మంది పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

సీతంపేట : స్థానిక వైటిసి కేంద్రంలో పంచాయతీ నిధులు వినియోగంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పంచాయతీ సర్పంచులు మరియు కార్యదర్శులకు పంచాయతీ నిధులు వినియోగంపై ఈ నెల 12 నుండి 14వ తేదీ వరకు మూడు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడునని జడ్పీ సీఈవో వెంకటరమణ తెలిపారు. పంచాయతీలలో వీధి కాలువల పరిశుభ్రత, వీధిలైట్ల నిర్వహణ, పంచాయతీ అభివృద్ధిపై పూర్తిస్థాయి లో సర్పంచులు దృష్టి సారించాలని అదేవిధంగా చెత్త నుండి సంపద సృష్టించి ఆదికాభివృద్ధికి పాటుపడాలని, త్రాగునీరు సరఫరా పై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రాజు, ఎంపీపీ బిడ్డిక. ఆదినారాయణ, ఎంపీడీవో గీతాంజలి, ఈవో పిఆర్ సత్యం, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల సూచనలు పరిగణనలోకి తీసుకోండి

ఎంఈఓకు వినతిపత్రం సమర్పించిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర - చింతపల్లి : పాఠశాల విద్య, పని సర్దుబాటు ప్రక్రియలో ఉపాధ్యాయ సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య జిల్లా, మండల నాయకులు ప్రభుత్వాన్ని కోరుతూ స్థానిక మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్ కు ఉపాధ్యాయులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఓ నెంబర్ 117, 128 ఆధారంగా పని సర్దుబాటు చేయడం సరికాదని, పని సర్దుబాటు ప్రక్రియకు తాము తెలిపే అంశాలు పరిగణనలోకి తీసుకోవాల్సిందిగా కోరారు. అందులో ముఖ్యమైనవి జిఓ నెంబర్ 117 మరియు 128 ద్వారా కాకుండా 2020లో విడుదల చేసిన జిఓ నెంబర్ 53 ప్రకారం పని సర్దుబాటు చేయాలని, సీనియర్ లకు విల్లింగ్ అవకాశం కల్పించాలని, సీనియార్టీని లెక్కించినప్పుడు ప్యానల్ నంబర్ లేదా ర్యాంక్ లను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. దీన్ని మండల, డివిజన్ స్థాయి వరకే పరిమితం చేయాలని, పని సర్దుబాటు చేయనప్పుడు ఉపాధ్యాయని స్వంత మేనేజ్మెంట్లో గల ఖాళీలలో భర్తీ చేసిన తర్వాతనే ఇతర మేనేజ్మెంట్లలో నియమించాలన్నారు. 70% పైబడి అంగవైకల్యం కలిగిన ఉపాధ్యాయులను, 2025 ఏప్రిల్ 30లోపు పదవీ విరమణ చేయు ఉపాధ్యాయులను వారి పోస్టులను పని సర్దుబాటు నుండి మినహాయించాలని, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పోస్టులను విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా కొనసాగించాలన్నారు. 6 నుండి 10వ తరగతులు 10 సెక్షన్లు దాటిన సందర్భంలో 2వ హిందీ, 2వ పిఎస్ పోస్టులను కేటాయించాలని, ప్రాథమికోన్నత పాఠశాలల్లో జిఓ నెంబర్ 60 మేరకు పాఠశాల అసిస్టెంట్ పోస్టులను కేటాయించాలన్నారు. అవసరాన్ని బట్టి మాత్రమే మిగులు నిర్ణయించాలని, ప్రాధాన్యత కేటగిరీ క్రింద బదిలీ పొందిన వారికి మినహాయింపు నివ్వాలన్నారు. ఇటువంటి పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని చర్చించే నిమిత్తం ఉపాధ్యాయ సంఘాలతో భౌతిక సమావేశం నిర్వహించిన తర్వాతనే పని సర్దుబాటు చేయాలని కోరారు. లేకుంటే పని సర్దుబాటు ప్రక్రియను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మరో ఎంఈఓ బోడం నాయుడు, ఫ్యాటో జిల్లా, మండల నాయకులు గిడ్డి వరలక్ష్మి, భౌదు గంగరాజు, కుడుముల వెంకటరమణ, గెమ్మెలి మోహన్ రావు, లోచలి చిట్టి నాయుడు, పురసకారి రమణమూర్తి నాయుడు, గెమ్మెలి కామేశ్వర రావు, గడుతూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

డీ వార్మింగ్ డే గోడపత్రికలను మంత్రి సంధ్యారాణి ఆవిష్కరణ

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని రాష్ట్ర గిరిజన మరియు స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గుమ్మడి. సంధ్యారాణి కోరారు.ఈ మేరకు నేషనల్ డీ వార్మింగ్ డే, హెచ్ఐవి-ఎయిడ్స్ అవగాహనకై మీకోసం కార్యక్రమాల పోస్టర్లను సోమవారం జిల్లా కలెక్టరేట్ లో అధికారులతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి రాకుండా,వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, హెచ్ఐవి వ్యాధి గ్రస్తుల పట్ల వివక్షత చూపకుండా సమాజంలో ఎలా కలసి జీవించాలి, అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలపై,వారి జీవన ప్రమాణాలు మెరుగు పడే మార్గాలపై విస్తృతంగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు బారిన పడకుండా ఉండాలని సూచించారు. డివార్మింగ్-డే రోజున జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని మంత్రి సంధ్యారాణి సూచించారు. తద్వారా పిల్లల్లో రక్తహీనత నివారణ, పోషకాలు గ్రాహ్యత మెరుగు పడుతుందన్నారు. చేతుల పరిశుభ్రత, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా అనేక రోగాలకు దూరంగా ఉండవచ్చన్నారు. అన్ని అంగన్వాడీ, పాఠశాలల్లో నిర్వహించ బోయే డీ వార్మింగ్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శోభిత, కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి, ఐటిడిఎ ప్రోజెక్టు అధికారి సేధు మాధవన్, డిఆర్ఓ కేశవ నాయుడు, పార్వతీపురం ఆర్డీవో హేమలత డిఎంహెచ్ఓ కె. విజయపార్వతి, డిప్యూటీ డిఎంహెచ్ఓ టి. జగన్మోహన్, ఆర్బిఎస్కె ప్రోగ్రాం అధికారి రఘుకుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కుమ్మరిపుట్‌లో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు : మండలంలో గత నెల రోజుల క్రితం నుండి ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు గిరిజన ప్రాంతంలో మారుమూల ప్రాంతాలలో ఆదివాసి గిరిజన ప్రజలు సీజనల్ వ్యాధుల బారినపడి గిరిజనులు సతమతమవుతున్నారనే నేపథ్యంలో సుజన కోట పంచాయతీ పరిధిలో గల కుమ్మరిపుట్టులో సోమవారం శ్రీశ్రీ ఇన్‌ఫ్రా సౌజన్యం ట్రస్టు వారు ఆదివాసీ గిరిజన సంఘం, శారద ట్రస్టు, అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం, ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో కుమ్మరిపుట్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని నిర్వహించేందుకు వచ్చిన వైద్యాధికారులు సిబ్బంది అతి కష్టంతో కుమ్మరిపుట్టువాగులో నాటు పడవలో ప్రయాణించి వైద్యం అందజేశారు. నాటు పడవపై వైద్యులు, ప్రజా సంఘాల నాయకులు కుమ్మరిపుట్టులో అతి కష్ట తరంగ చేరుకున్నారు. ఈ వైద్య శిబిరంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న125 మంది రోగులను విశ్రాంత ఉమ్మడి విశాఖపట్నం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రామారావు పరీక్షించారు. సుగర్, బిపి, మలేరియా, డయేరియా, టైఫాయిడ్, తదితర వ్యాధుల రక్త పరీక్షలు చేశారు. వ్యాధులకు గురైన రోగులకు మందులు పంపిణీ చేశారు వంతెన నిర్మాణం చేపట్టాలని ఆదివాసి గిరిజన సంఘం నేతలు డిమాండ్ చేశారు ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ ఆదివాసి గిరిజన ప్రజలు వ్యాధుల బారిన పడి సతమతమవుతున్నారని గుర్తించి మైదాన ప్రాంతం నుండి కుమ్మరి పుట్టు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసేందుకు నాటు పడవల్లో ప్రయాణించి వైద్యాధికారులు వైద్య సేవలు అందజేశారు. దశాబ్దాలు మారిన నేటికి ఆదివాసి గిరిజన ప్రాంతంలో అభివృద్ధికి నోచుకుని ఉందని మైదాన ప్రాంత వైద్య అధికారులు ఆందోళన చెందారు. ప్రతిపాదనలో ఉన్న కుమ్మరిపుట్టు వంతెన నిర్మాణ పనులకు ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే పనులు ప్రారంభించే దిశ నిర్దేశం చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ ఇన్‌ఫ్రా ఎమ్‌డి ఎస్.శ్రీనివాసరావు, ప్రజా ఆరోగ్యవేదిక రాష్ట్ర ప్రధాకార్యదర్శి టీ కామేశ్వరరావులు మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధికి ప్రణాళిక తయారుచేసి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు కుమ్మరిపుట్ వంతెన నిర్మాణానికి నిధులు విడుదల చేసి గిరిజనులను ఆదుకోవాలన్నారు. 14 గ్రామాల ఆదివాసీలు ఉచిత వైద్య శిబిరంలో వైద్య సహాయం పొందారు. ఈ కార్యమంలో కిలగాడ ఆరోగ్య కేంద్రం డాక్టర్ శిరీషఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఎస్.గాసిరం దొర,ఎంఎం శ్రీను, కె.నర్సయ్య, వైస్.ఎంపిపి సత్యనారాయణ, రామదాసు, శ్రీను, ధనుర్జయ, భాగీరథి, గురుమూర్తి, వైద్య సిబ్బంది నాగరాజు, అశోక్, లలిత, రోహిణి, తలసి రత్నం, ఉష రాణి, రాజులమ్మ, దీప్తి రాణి, ఆశాలు అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదికకు మంత్రి సంధ్యారాణి హాజరు

సమస్యలను త్వరగా పరిష్కారం చేయండి

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన వినతులను కొరత గతన పరిష్కారం చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సోమవారం పార్వతీపురంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంనకు మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి హాజరయ్యారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీసోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమానికి జాయింటు కలెక్టర్ మరియు ఇతర అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ వర్గాల ప్రజల నుంచి ముఖ్యంగా గిరిజనుల నుంచి అందుతున్న ఫిర్యాదులను మంత్రి తెలుసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ ఫిర్యాదులను సమర్పించేందుకు పెద్దఎత్తున ప్రజలు హాజరయ్యారు.

ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎంతో ఆశతో, విశ్వాసంతో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వస్తున్నారని ఆమె అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు వస్తారని, ఫిర్యాదును పరిష్కరిస్తే, వారు సంతోషంగా ఉంటారని, ఫిర్యాదు సమర్పించేందుకు తాను పడిన బాధలన్నీ మరచిపోతారని ఆమె అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు మేం ఇక్కడకు వచ్చామని ఆమె సూచించారు.

కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె భూములకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయని తెలిపారు. కుటుంబ సమస్యలపై కూడా అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని స్వీకరించి అక్కడే పరిష్కారం చూపాలన్నారు. కుటుంబ సమస్యలను వీలైనంత వరకు పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని, కుటుంబాలు సఖ్యతతో మెలిగి ప్రేమానురాగాలను పెంపొందించుకోవాలని, ఆస్తుల విషయంలో గొడవలకు పోరాదని కోరారు. ఉపాధికోరుతూ యువత ఎక్కువగా వస్తున్నారని, వారికి ఉపాధి కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చి ప్లేస్‌మెంట్లు కల్పిస్తామని మంత్రి తెలిపారు. గిరిజన యువతకు స్వయం ఉపాధి కోసం ట్రైకార్ రుణాలు మంజూరు చేయనున్నట్లు ఆమె తెలిపారు. గర్భిణీలలో రక్తహీనత నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని, గిరిశిఖర గ్రామాలగర్భిణీస్త్రీలకు డోలీ మోత లేకుండా గర్భిణీలకు వసతిగృహాలు మరిన్నిఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా రెండువేల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామాలలో జ్వరాలు, అంటువ్యాదులు ప్రభులకుండా పారిశుద్యం మెరుగుపరచుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.భూసమస్యలపై పిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున వాటి పరిష్కారానికి ఆగస్టు 15 నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు ఎక్కువగా రెవిన్యూశాఖకు సంబంధించి భూసమస్యలు పరిష్కారం కోరుతూ అర్జీలు సమర్పించారు. ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని సామాజిక అంశాలపై అర్జీలు అందజేసారు. పాఠశాల అభివృద్ధి కమిటీ ఎన్నికలలో అక్రమాలు జరిగాయని పలు గ్రామాల నుండి వినతులు అందజేసారు. మొత్తం 220 అర్జీలు వచ్చినట్లు కలెక్టరేట్ కార్యాలయ అధికారవర్గాలు తెలిపారు.

బొబ్బిలి మండలం పారాది, సీతానగరం మండలం సీతానగరం, కొమరాడ మండలం కోటిపాం వద్ద కొత్త వంతెనల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జివి రమణ వినతిపత్రం సమర్పించారు. వాటికి సంబంధించిన ప్రతిపాదనలు అందజేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించిన మంత్రి, జిల్లాలోని రోడ్ల పరిస్థితులను కూడా సమర్పించాలని ఆదేశించారు.

పార్వతీపురంనకు చెందిన బాత సుజాతమ్మ తనభర్త బాత రూబెన్ భారత సైన్యంలో1976 వరకు 24 సంవత్సరాలు సర్వీసుచేసి చనిపోయారని, ఆయనకు ప్రభుత్వం 5ఎకరముల ప్రభుత్వభూమి మంజూరుచేసారని, విజయనగరం జిల్లా డెంకాడ కు చెందిన బాత సతీష్ సదరు భూమిని ఆక్రమించుటకు ప్రయత్నించుచున్నారని న్యాయం చేయాలని కోరారు.బడిదేవరకొండ పై గ్రానైట్స్ తవ్వకాలను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ(ఎం) జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు అర్జీ అందజేస్తూ అటవీ శాఖ వారి అభ్యంతరాలను బేతాఖరు చేస్తూ మైనింగు శాఖ వారు అనుమతులు మంజూరు చేస్తున్నారని, బడిదేవరకొండ మూలంగా ఈ ప్రాంతంలో ప్రకృతి సిద్ధంగా వర్షాలు పడుతున్నాయని కొండ లేకపోతే ఈ ప్రాంతం కరువుకు గురవుతుందని, కావున కొండను కాపాడుకొనుటకు గ్రానైట్స్ కంపెనీలకు యిచ్చిన లైసెన్స్ లను రద్దుచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కురుపాం శాసనసభ్యురాలుతోయక జగదీశ్వరి, జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోబిక, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి ఎస్ సేధు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి జి. కేశవ నాయుడు, పార్వతీపురం ఆర్డీవో హేమలత,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తొలగించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ పేరు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం లోని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేరును తక్షణమే ఏర్పాటు చేయాలని అరకు నియోజవర్గం సోషల్ మీడియా కన్వీనర్ పి. నరసింగరావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భావితరాలకు స్ఫూర్తిగా దిక్సూచిగా నిలిచే విజయవాడ నగరం నడిబొడ్డున ఏర్పాటు చేసిన అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పంలో ఉన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి పేరును కూటమి ప్రభుత్వం తొలగించడం దుర్మార్గం అన్నారు. అలాగే అంబేద్కర్ విగ్రహం పై దాడి ఘటన దేశం పార్టీ నేతల నైజం మరోసారి బట్టబయలు అయిందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించడానికి ఎటువంటి డ్రామాలు తెరతీసారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పాల్పడుతున్న దుశ్చార్యలకు క్షమాపణ చెప్పాలని, తక్షణమే వైయస్ జగన్మోహన్ రెడ్డి పేరును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మంత్రికి స్వాగతం పలికిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-పార్వతీపురం : సోమవారం నాడు మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖమంత్రి, శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి నియోజకవర్గ టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆమెకు పుష్పగుచ్చం అదజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గొట్టాపు వెంకటనాయుడు. బార్నాల సీతారాం, బోను దేవిచంద్రమౌళి, గోరజాన చంద్రమౌళి,శ్రీరాములు గౌరునాయుడు తదితరులున్నారు వీరితోపాటు జిల్లా అధికారులు కూడా ఆమెకు ఘనస్వాగతం పలికారు.

ప్రభుత్వ వైద్యులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: మున్సిపాలిటీలో వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని పార్వతీపురం ఆర్డీవో కే.హేమలతను జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు కోరారు.అలాగేజిల్లా ఆస్పత్రిలో మృతి చెందిన వారి మృతదేహాలను తరలించేందుకు అంబులెన్స్ సదుపాయం కల్పించాలని కోరారు. అంబులెన్స్ లేకపోవడం వల్ల పేదలు, గిరిజనులు మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు వేలాది రూపాయలు చెల్లించలేక అవస్థలు పడుతున్నారన్నారు. జిల్లా ఆస్పత్రిలో వైద్యులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రి నుండి రిఫరల్ కేసులు అధికంగా లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని బయట ల్యాబ్ లకు రోగులను పంపించకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా వినతి పత్రము అంద చేశారు. దీనికి స్పందించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సేతు మాధవన్ మాట్లాడుతూ అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎవరైనా బైట ల్యాబ్ లకు రోగులను పంపిస్తే ఆయా ల్యాబ్ లను సీజ్ చేస్తామన్నారు. డాక్టర్లు సమయపాలన పాటించేలా చర్యలు చేపడతామన్నారు.

విద్యామంత్రి గారూ... అధికారులతో తస్మాత్ జాగ్రత్త : పీఆర్టీయు

విశాలాంధ్ర-బెలగాం : విద్యాశాఖ మంత్రిగా మీరు బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆనందంతో ఉన్నారు కానీ అధికారుల అనాలోచిత నిర్ణయాల వలన మీకు చెడ్డ పేరు వస్తున్నదని పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ, పార్వతీపురం మన్యం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాలేటి తవిటి నాయుడు, కాగాన విజయ్ అన్నారు. వర్క్ అడ్జస్ట్మెంట్ పేరిట ఉపాధ్యాయులను గందరగోళానికి చేయడం తగదని ఎన్నో ఆశలు మీపై పెట్టుకున్న ఉపాధ్యాయ వర్గాన్ని నిరాశపర్చవద్దని సున్నితంగా జరిగే వర్క్ అడ్జస్ట్మెంట్ కార్యక్రమాన్ని పద్ధతి లేకుండా చేయడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటును వాయిదా వేయడం కాదు రద్దు చేయడమే ప్రస్తుతం మార్గమని లేనిపక్షంలో ఉపాధ్యాయ వర్గంలో మీమీద వ్యతిరేక భావం పెరుగుతుందని ఆ పరిస్థితి తీసుకురావద్దని విద్యామంత్రికి విన్నవిస్తున్నామన్నారు. గోటితో పోయేదానిని గొడ్డలి వరకు తీసుకు వస్తున్న అధికారుల పట్ల అప్రమత్తతతో ఉండాలని హితవు పలికారు. గతంలో జరిగినట్లుగానే అవసరమైన వారిని మాత్రమే సర్దుబాటు చేయాలి తప్ప అందరినీ మండల విద్యా వనరుల కేంద్రముకు రప్పించడం భావ్యం కాదని ఈ పద్ధతిని విడనాడాలని సూర్యనారాయణ కోరారు. భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయుల సమస్యల పట్ల సానుకూల ధోరణి ఉండాలని కోరారు.

దోమల బెడద నుండి రక్షించండి

టేకుల వీధి ఆశ్రమ పాఠశాల విద్యార్థుల వేడుకోలు

విశాలాంధ్ర-గంగవరం : మండలంలోని కొత్తాడలోగల టేకుల వీధి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఇటీవల కురిసిన వర్షాలకు నిలువ ఉన్న వర్షపు నీరు వల్ల దోమల బెడద ఎక్కువగా ఉందని పాఠశాల విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పాఠశాల ఆవరణ అంతా ఎక్కడికి అక్కడ వర్షపు నీరు నిలువ ఉండిపోతుందని దీనివల్ల దోమలు బెడద రాత్రిపూట అధికంగా ఉంటుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి ఏర్పడుతుందని, పాఠశాల ఆవరణం మెరక చేసి మురుగునీరు నిలబడకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. దోమల నివారణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ మురుగునీరు ఉండిపోవడంతో దోమలు తగ్గడం లేదని, దీనివల్ల విద్యార్థులు జ్వరాల బారిన పడే అవకాశం ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐటీడీఏ ఉన్నత అధికారులు స్పందించి పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన తప్పులను వర్షపు నీటిని తొలగించాలని కోరుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ఇస్తానన్న రూ.20వేల హామీ ఉత్తి మాటేనా...

విశాలాంధ్ర-చింతపల్లి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి రైతుకు 20వేల రూపాయలు ఇస్తానన్న హామీ ఉత్తుత్తి మాటేనా అని సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. సోమవారం మండలంలోని తాజంగి పంచాయితీ వంతమామిడి గ్రామంలో రైతులతో కలిసి ఆయన వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి 20 వేల రూపాయలు ఇస్తామని చేసిన ఎన్నికల హామీ ఉత్తి మాటేనా అన్నారు. ఆ హామీపై ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు ఎన్నో ఆశలతో ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూశారని, అయినా ఖరీఫ్ సీజన్ అయిపోతున్నా, రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కనీసం రైతులను పట్టించుకోలేదని మండిపడ్డారు. ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు అప్పుల పాలయ్యారని, ఆదుకోవలసిన ప్రభుత్వం ఇచ్చిన హామీ ఈ ఖరీఫ్ సీజన్ లో ఉత్తి మాటగానే మిగిలిందన్నారు. రైతులు ఎంతో నమ్మకంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న అసలు నిరాశగా మారాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతుల ఖాతాల్లో 20 వేల రూపాయలు జమ చేసి హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. దీంతోపాటు లక్ష లోపు రుణాలు ఉన్న ప్రతి రైతు కుటుంబానికి ప్రభుత్వం రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వనము బాలు, బి తెల్లన్న పడాల్, ఎం చిన్నబాబు, ఇతర రైతులు పాల్గొన్నారు.

ప్రజలందరి సహకారంతోనే సమ సమాజ స్థాపన సాధ్యం

చింతపల్లి ఇన్చార్జి ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జగదీష్ అడహళ్లి

విశాలాంధ్ర-చింతపల్లి : చింతపల్లి సబ్ డివిజనల్ ఇంచార్జ్ అదనపు ఎస్పీగా జగదీష్ అడహళ్లి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఇక్కడ అదనపు ఎస్పీగా విధులు నిర్వహించిన కే ప్రతాప్ శివ కిషోర్ పదోన్నతి పై ఏలూరు ఎస్పీగా బదిలీ కావడంతో కాళీ అయిన ఈ స్థానాన్ని రంపచోడవరం అదనపు ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న జగదీష్ అడహళ్లి ని ఇంచార్జ్ గా నియమించడంతో ఆ కాళీ భర్తీ అయ్యింది. ఈ సందర్భంగా శనివారం ఆయన చింతపల్లి మండలంలోని అన్నవరం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతంలో శాంతిభద్రతలను కాపాడే విషయంలో రాజీ లేదన్నారు. గంజాయి తదితర మత్తు పదార్థాలను సాగుచేసినా, రవాణాలకు సహకరించిన కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మావోయిస్టు, మిలేషియా కదలికలపై ప్రత్యేకంగా ఉంటుందన్నారు. ర్యాష్ డ్రైవింగ్, పరిమితికి మించిన ప్రయాణం, చట్టానికి విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించే ప్రసక్తే ఉండదన్నారు. గతంలో పనిచేసిన ఏఎస్పీలు ప్రవేశపెట్టిన అన్ని పథకాలను కొనసాగిస్తామన్నారు. యువత పెడదోవ పట్టకుండా తల్లిదండ్రులు, గ్రామస్తులు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలంతా పోలీసులతో సహకరిస్తే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

శిక్షణను సద్వినియోగం చేసుకుని పంచాయతీలు అభివృద్ధి పథంలో నడిపించాలి

ఎంపీడీవో ఎస్ అప్పారావు

విశాలాంధ్ర-కురుపాం : రాష్ట్ర ప్రభుత్వం, పంచాయతీ రాజ్ శాఖ అందిస్తున్న మూడు రోజుల శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకుని పంచాయతీలు అభివృద్ధి పథంలో నడిపించాలని ఎంపీడీవో ఎస్ అప్పారావు కోరారు. సోమవారంస్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల మూడు రోజుల శిక్షణ తరగతులు ను ఆయన ప్రారంభించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ పరిచయం, రాజీలేని సూత్రాలు, శిక్షణ ఉద్దేశం పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్ లు విధులు, భాధ్యతలు, పారిశుద్ధ్య పనులు నిర్వహణా, చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేయటం ఎరువు తయారు, ఆర్థిక ప్రణాళిక తయారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి పంచాయతీలకు మంజూరయ్యే నిధులు, విద్యుత్ దీపాలు ఏర్పాటు,, చెత్త నుండి సంపద తయారు, మార్కెటింగ్, పన్ను వసూలు మొదలైన అంశాలపై శిక్షణ ఇచ్చి ఉత్తమ జిపిడిపి పంచాయతీ గా అభివృద్ధి చెందేలా శిక్షణ తరగతులు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాధక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర- పాచిపెంట : మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మాణంలో భాగంగా మండలంలో గల పికోనవలస ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర కళాశాల వద్ద సోమవారం పాచిపెంట ఐసిడిఎస్ సిడిపిఓ అనంతలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పార్వతీపురం మన్యం కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రతి కళాశాల వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ఆమె తెలిపారు. మాదకద్రవ్యాలు బారిన పడి చాలామంది యువత పాడైపోతున్నారని దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు ఈ అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తో పాటు అంగన్వాడి సూపర్వైజర్లు టీచర్లు పాల్గొన్నారు.